18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 9 ఏప్రిల్ 2025 | పేజీలు 9

## 10 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 10వ తేదీన ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.రెండవరోజు ఏప్రిల్ 11న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారురథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 12న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు.ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు.వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 10న తిరుప్పావడ సేవ, ఏప్రిల్ 10 నుండి 12 వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## సమస్యలపై అర్జీలు స్వీకరించిన మంత్రి అనగాని

**అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

గత ప్రభుత్వంలో కన్నా మిన్నగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు అందరూ పీజీఆర్ఎస్ అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ఆదర్శపరిపాలన దిశగా అనేకచర్యలు చేపట్టామని దేశంలోనే మన రాష్ట్రం గ్రోత్ రేట్ నందు రెండవ స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్ననామని తిరుపతిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి సమీక్ష సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవతో రెవెన్యూ, మున్సిపల్‌తశాఖ మంత్రులు, సిసిఎల్ఎ, మునిసిపల్ శాఖ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ జెసి మున్సిపల్ కమిషనర్లతో, సమీక్ష నిర్వహించి మోడల్ టౌన్షిప్‌గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపడుతున్నమని, శ్రీసిటీలో రెండవ దఫా భూ కేటాయింపు 2500 ఎకరాలకు కలెక్టర్, జేసి కృషి చేస్తున్నారు. పలు పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఒబెరాయ్ హోటల్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు చేస్తున్నాం మని లులు మాల్, హయత్, తదితరాలు త్వరలో తిరుపతిలో ఏర్పాటు కానున్నాయి. కూటమి ప్రభుత్వం టూరిజం ఒక పరిశ్రమగా గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. కూటమి ప్రభుత్వం ప్రోగ్రెసివ్ మరియు ప్రోయాక్టివ్ గవర్నమెంట్ తిరుపతిలో టిడిఆర్ బాండ్లపై చర్యలు తీసుకుంటాం తిరుపతి జిల్లా పర్యాటక హబ్‌గా పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. తిరుపతి టూరిజం హబ్‌గా చేసేందుకు ముఖ్యమంత్రి పూర్తి



సహకారం ఉంటుంది పులికాట్ ముఖ ద్వార పూడికతీతకు రూ.100కోట్లు నిధులతో పనులు చేపట్టుటకు కట్టుబడి ఉన్నాం. ముఖ్యమంత్రి చొరవతో తిరుపతి జిల్లాలో 34ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులో రానున్నది. శాప్‌చైర్మన్ కృషి అభినందనీయం జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు త్వరలో ఇస్తాం క్రిసిటీ ప్రాజెక్ట్ ప్రధానమంత్రిచే ప్రారంభించబడి వేగంగా పనులు జరుగుతున్నాయని నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్, సాగరమాల పనులు త్వరలో పూర్తి అయ్యేలా చర్యలు వేగవంతం చేశాం పర్యవేక్షిస్తున్నాం. గత ఆర్థిక

మిగతా 8లో

## పార్టీని వీడాలా... వద్దా..?




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

గోడ దూకాలని ఉవ్విళ్లూరిన పలువురు వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, చైర్మన్‌లు, ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎంపీటీసీలు, జడ్పీటిసి, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, ఇపుడు పార్టీ మారాలా? వద్దా? అన్న ఆలోచనలో పడ్డారట. ఎవరో వైసీపీ వీరాభిమానులు తప్ప అధిక శాతం మంది టీడీపీ తీర్థం పుచ్చుకొని ఏకంగా పదవులను సైతం పంచుకునే విధంగా ప్రణాళికలు రచించినట్లు అప్పట్లో పెద్దఎత్తున ప్రచారం సాగిన విషయం తెలిసిందే. అయితే, తెలుగుదేశం నుంచి వారు ఆశించిన విధంగా ఆహ్వానం అందక పోవడం తో పెద్ద ఎత్తున పార్టీ ఫిరాయింపులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఎవరో కొంతమంది టీడీపీతో టచ్ లో ఉన్నట్లు తెలుస్తున్నప్పటికీ అది తెరవెనుక యవ్వారంగానే పరిస్థితులు చెబుతున్నాయి. వాస్తవానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తిరుపతి జిల్లాలో వైసీపీ కేడర్ నాయకులు అధికశాతం టీడీపీతీర్థం పుచ్చుకోవడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రచారం సాగింది. అయితే, అదికేవలం ప్రచారం అన్న విషయం అనతి కాలంలోనే అందరికీ అవగతమైంది. మరో వైపు కూటమి

మిగతా 2లో

**పార్టీ వీడితే మాకు సముచిత స్థానం దక్కుతుందా... దక్కదా...**

**అయోమయ స్థితిలో వైఎస్ఆర్సిపి కేడర్ నాయకులు**

**గోడ దూకాలా.. వద్దా... అన్న మీమాంసలో పలువురు వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, చైర్మన్‌లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు**

**ప్రభుత్వం మారిన టీడీపీ నుంచి తగురీతిన ఆహ్వానం లేకపోవడమే కారణమంటోన్న పలువురు నాయకులు**

**మా పెండింగ్ వర్కులు, బిల్లుల పరిస్థితి ఏమిటి.. దేవుడా..**

**నాలుగేళ్ల తర్వాత మళ్లీ వైయస్సార్ ప్రభుత్వం వస్తుందా... రాదా అనే ఆలోచనలో కేడర్ నాయకులు**

### లక్ష్యాల సాధనకు స్వల్ప, దీర్ఘకాలిక
## కార్యాచరణ రూపొందించండి

**చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నియోజకవర్గాల వారీగా స్వల్ప దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో 2024 నుండి 2028-29 వరకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడంపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ జెసి జి.విద్యాదరి, డిఎఫ్ఓ భరణిలతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో సాధనకు చేపట్టవలసిన అంశాలపై కార్యాచరణను ప్రకటించడం జరిగిందని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తయారు చేసి మే31 లోపు సమర్పించాలని, కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడంలో ప్రత్యేక అధికారులకు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది సహకారం అందించాలని ఆదేశించారు. నియోజక వర్గంలో చేపట్టవలసిన



మిగతా 2లో



## బంగారం దోపిడీ కేసులో మరో ఐదుగురు అరెస్ట్

**వారిని కూడా అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**మరో ముగ్గురు పరారీ**

**మిగిలిన వారిని కూడా త్వరలో పట్టుకుంటాం డీఎస్పీ**

**కేసును చేదించి నిందితులను రెండు రోజుల్లో గుర్తించి పట్టుకున్న సిబ్బందికి పట్ల డీఎస్పీ సంతోషం**

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాయకనేరి ఘాట్ వద్ద వారం క్రితం జరిగిన దారి దోపిడి ఘటనలో మంగళవారం మరో ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఈ నిందితులు తమిళనాడు రాష్ట్రం పెర్నాంబట్, వేలూరుకి సంబంధించిన వారిగా గుర్తించిన పోలీసులు పలమనేరు డీఎస్పీ

మిగతా 2లో

## అంగన్వాడీ కేంద్రంలో ఫుడ్ పాయిజన్

**ఐదుగురు చిన్నారులకు వాంతులు, విరేచనాలు**

**కానూరు దళిత వాడలో జరిగిన ఘటన**

**నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలింపు... నిలకడగా ఆరోగ్యం**

**చిన్నారులను పరామర్శించిన సంబంధిత అధికారులు**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:**

అంగన్వాడీ కేంద్రం వద్ద అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తిన్న ఐదుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన మండలంలోని కానూరు దళితవాడలో మంగళవారం సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే రోజు వలె అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్నం మంగళవారం కావడంతో మెనూ ప్రకారం పులిహోర చిన్నారులకు పెట్టారు. కొద్ది సేపటి తర్వాత ఇంటికి రాగానే వాంతులు, వీరేచనాలతో అస్వస్థకు గురయ్యారు. ఇది గమనించిన విద్యార్థుల తల్లితండ్రులు హుటాహుటిన చికిత్స

మిగతా 2లో

## అంగన్వాడీ కేంద్రంలో ఫుడ్ పాయిజన్

(మొదటి పేజీ తరువాయి)



నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న నాయుడుపేటరూరల్ సీఐ సంఘమేశ్వర్ రావు, స్థానిక ఎస్సై నాగరాజు, ఓజిలి ఎస్సై ఆదిలక్ష్మి, నాయుడుపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపిఓ ఉమా మహేశ్వరీ, సూపర్ వైసర్ సాయిలక్ష్మి చికిత్స పొందుతున్న విద్యాలను పరామర్శించారు. విద్యార్థులను ఎలాంటి ప్రాణహాని ముప్పు లేకపోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థుల ప్రాణాలకు ప్రాణహాని జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లితండ్రులు అంగన్వాడీ సిబ్బందిని నీలాదీశారు.

## బంగారం దోపిడీ కేసులో మరో ఐదుగురు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభాకర్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్ పట్టణానికి చెందిన దీపక్ శేట్ మూడున్నర కిలోల బంగారు బిస్కెట్లను చెన్నై నుంచి వి.కోట మీదుగా కేజిఎఫ్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో కారు డ్రైవర్‌కు సమాచారం చేరవేశారు. నాయకనేరి ఘాటు వద్ద దారి కాచి బంగారును తస్కరించారు. పోలీసులు ఈ కేసును సవాలుగా స్వీకరించారు. మూడు రోజుల్లో నిందితులను గుర్తించారు. ఇప్పటికే నలుగురు మందిని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వేదాచలం 44, కుమరేషన్ ఏ పటాస్39, రంజిత్ 35, దీపన్ చక్రవర్తి42, సూరవేల్ 48 ఈ ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.మిగతా వారిని త్వరలోనే పట్టుకోనున్నట్లు డి.ఎస్.పి ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు

### పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము

**కుప్పం, మేజర్‌న్యూస్:** వేసవి కాలం ప్రారంభం కావడంతో పట్టణంలో నీటి సమస్యలు



తలెత్తకుండా ముందస్తు ఏర్పా ట్లు చేపడుతున్నట్టు పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము తెలిపారు. ఆయన మంగళవారం పట్టణంలోని వడ్డీ చెరువు కట్ట నుండి మర్రిమాను వీధి ఎక్స్టెన్షన్ వరకు నూతన పైపులైను ఏర్పాటు పనులను దగ్గర ఉండి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పట్టణంలో పలుచోట్ల నూతన బోరు బావులు తవ్వించడం, మరమ్మత్తులకు గురైన బోరు మోటర్లను వినియోగంలోనికి తీసుకురావడం వంటి పనులను చేపట్టినట్టు తెలిపారు.

## టీడీపీ కార్యకర్త నాధమునికి ఎంపీ పరామర్శ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వెన్నెముక సమస్య అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తను మంగళవారం సమాచారం అందుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు వెన్నుపూస సమ స్యతో బాధపడుతూ ఇటీవలే కోలుకున్న బాధితుడ్ని పరా మర్శించారు.



చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో పెనుమూరు మండలం పులికల్లు గ్రామపంచాయతీ గొడుగు మానుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నెల్లెపల్లి నాధముని వెన్ను ముక్క సమస్యతో గత ఆరు నెలలుగా మంచానికి పరిమితమై కొంచెం కొంచెం ఆరోగ్యం కుదురుటపడుతూ ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలని అడిగి తెలుసుకున్నారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రయ్య నాయుడు, గంధమనేని రాజశేఖర్ నాయుడు, శ్రీధర్ యాదవ్, కోదండయాదవ్, సూరి రెడ్డి, ప్రసాద్ యాదవ్ రమేష్ కోదండపాణి దిలీప్ కుమార్, పట్టాభి, రవి, గిరి, నరేష్, హేమాద్రి, షణ్ముఖ వర్మ, బాలాజీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం పరంగా నిర్వహించండి

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని తిరుపతి అంబేద్కర్ భవనం కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును, జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ విక్రమ్‌ని కలసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వపరంగానే అధికారికంగా అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14 న తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తిరుపతి అంబేద్కర్



భవనం కమిటీ చైర్మన్ పి పరమశివన్, కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు గోపి, అంబేద్కర్ స్టార్ కృష్ణ, ప్రసాద్ రావు, ఎస్వి నగర్ గిరి, ధన శేఖర్, పుష్ప రాజ్, ద్వారక, రఘురాముడు, రమేష్, కృష్ణ మూర్తి, శరణ్ బాబు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు స్వల్ప, దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించండి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన డాక్యుమెంట్ ను తయారు చేసుకుని అందుకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. విద్య, వైద్య, పారిశ్రామిక, వ్యవసాయ, ఉద్యాన, నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన మొదలగు రంగాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసే సమయంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని డాక్యుమెంట్ రూపంలో తయారు చేసి పంపాలని సూచించారు. కొన్ని నియోజకవర్గాలలో విద్యారంగానికి సంబంధించి డిగ్రీ కళాశాలలు, కెజివిబి, పాఠశాలలో అదనపు గదుల ఏర్పాటు అవసరమగుచున్నదని, వైద్య రంగానికి సంబంధించి వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, అంగన్వాడీ భవనాల మరమ్మత్తులు, అదనపు భవనాల నిర్మాణం, తాగునీటి ఏర్పాటు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యానశాఖలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ, డ్రిప్‌ల మంజూరు, యువతకు ఉపాధి కల్పన లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను తయారు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రస్తుత పరిస్థితులు, అవసరమైన అంశాలను జిల్లా స్థాయిలో తయారు చేసిన ఫార్మెట్‌లో వివరంగా పూరించి పంపాలన్నారు. స్వల్ప దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేసి పంపాలని, సాధ్యమైనంత వరకు జిల్లాస్థాయిలో లక్ష్యాలను సాధించడానికి మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే అంశాలను ఉన్నత అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సిపిఓ సాంబశివా రెడ్డి, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, విజయకుమార్, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడి లు శ్రీదేవి, రవికుమార్, గోపాల్ నాయక్, వెంకటేశ్వరి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థక, పట్టుపరిశ్రమశాఖల అధికారులు మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, ఆరిఫ్, శోభారాణి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.సుధారాణి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, ఏపిఎంఐపి పిడి బాలసుబ్రమణ్యం, ఎల్‌డిఎం హరీష్ పాల్గొన్నారు.

## పార్టీని వీడాలా... వద్దా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఎన్నికల హామీలైన సూపర్‌సిక్స్ జోలికి వెళ్లకపోవడం వల్ల పల్లెలు, పట్టణాలన్న తేడా లేకుండా టీడీపీ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయినట్లు అనేక ఉదంతాలు చాటిచెప్పాయి. అందుకు తగ్గట్టుగానే సామాజిక భద్రత పింఛన్లు మినహా కూటమి ప్రభుత్వం ఏమీ చేయకపోవడం పట్ల కూటమి పార్టీ శ్రేణులే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న టీడీపీలోకి వెళ్తే మా భవిష్యత్తుకు బరోసా ఏది, ఈనేపథ్యంలో వైసీపీని వీడి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యిందో వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లాలా వద్దా వెళితే వారికి రాజకీయ భవిష్యత్తు కు భరోసా ఉంటుందా? ఉండదా? అని గతంలో గోడదూకేందుకు సిద్ధపడిన వైసీపీ కేడర్ నాయకులు పలువురు ఆలోచనలో పడ్డారు. దీంతో ఎక్కడి వారు అక్కడే గప్ చుప్‌గా పడి ఉన్నారు. అదలా వుంచితే.. టీడీపీ కూడా కావాలనే జంప్ జిలానీలను ప్రోత్సహించేందుకు వెనుకడుగు వేసినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేసరికి అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయింపులు తలనొప్పిగా మారే ప్రమాదం ఉన్నందున చేరికలను ప్రోత్సహించలేదని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. వైసీపీని వీడి టీడీపీలోకి రావాలనుకున్న వారు కూడా దాదాపుగా అంతా తగిన హామీ లభిస్తేనే గోడ దూకాలని గట్టి పట్టుతో వున్నారని, అందుకే టీడీపీ పెద్దగా ఉత్సాహం చూపలేదని తెలుస్తోంది. ఆ విధంగా పార్టీ ఫిరాయింపుల విషయంలో ప్రస్తుతానికి ప్రస్తుతం అంతటా స్తబ్ధత నెలకొందని చెప్పవచ్చు. టీడీపీని తిరుగులేని శక్తిగా నిలపాలి నందమూరి తారక రామారావు పార్టీ ఆవిర్భావంతోనే సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. ఆవిర్భావంతోనే సరికొత్త రికార్డులు నెలకొల్పి అధికారంలోనికి వచ్చింది ఈ43ఏళ్ల ప్రయాణంలో కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి. అన్న ఎన్టీరామారావు స్ఫూర్తిని, ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళ్తున్నారు.

**మతం కన్నా మానవత్వం మిన్న...** ఇక పదవుల విషయంలో చాలామందికి మంచి మంచి ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత టీడీపీకి దక్కిందన్న పేరు కూడా ఉంది ,ముస్లిం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 కోట్లు కేటాయించిందన్న ఘనత కూడా టిడిపి పార్టీకి ఉందని తెలుస్తుంది.

## గంగాధర నెల్లూరు సర్వతోముఖాభివృద్ధే మా ధ్యేయం

**ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్**
**అభివృద్ధి, సంక్షేమమే పరమావధి పనిచేస్తున్నాం**
**మా మధ్య ఎటువంటి అంతర్గత విభేదాలు లేవు**
**నియోజకవర్గ ప్రగతి కోసం ఐక్యంగా పనిచేస్తున్నాం**




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు సర్వతోముఖాభివృద్ధి కోసం తాముఅహర్నిశలూ శ్రమిస్తున్నామన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అభివృద్ధి, సంక్షేమం పరమావధిగా భావించి పనిచేస్తున్నారు. తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించే చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, తన మధ్య ఎటువంటి అంతర్గత విభేదాలు లేవని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్పష్టం చేశారు. గంగాధర నెల్లూరు నియో జకవర్గం ప్రగతి కోసం ఐక్యంగా పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గోకులం షెడ్లు, వేసవిలో పశువుల కోసం నిర్మించిన నీటి తొట్టిలను మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, ఎస్ఆర్.పురం మండలం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు జయశంకర్ నాయుడు, బిసి సెల్ ప్రెసిడెంట్ హేమాద్రి యాదవ్, టిడిపి మహిళా కార్యదర్శి ఇందిరమ్మ,టిడిపి సీనియర్ నేత రాజశేఖర్ నాయుడు, టీటీడీ యాదవ సాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, టిడిపి యువనేత జీవన్ రెడ్డి, సర్పంచ్, మాజీ ఎంపిటిసి, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులతో కలిసి ప్రారంభించారు.అంతకు ముందు ఎస్.ఆర్.మండలానికి చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌లకు ఆ ప్రాంత కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు పలు అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి





కావల సిన మౌలిక సదుపాయాల కల్పన విషయంలో తాము రాజీ పడకుండా పనిచేస్తున్నామనన్నారు. కులమతాలకు అతీతంగా అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేరువ చేస్తూ, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నామని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పార్టీ శ్రేణుల సమన్వయంతో ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేస్తున్నామన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు క్యాప్ టవల్స్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు అప్పుడే పుట్టిన నవ శిశువులను కప్పేందుకు ఉపయోగపడే క్యాప్ టవల్స్ పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు బండి శ్రీధర్‌రెడ్డి దాతృత్వంతో ఏర్పాటు చేశారు. ఒక్కో చిన్నారికి రెండు చొప్పున 20 మంది పిల్లలకు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ షరేనా చేతుల మీదుగా అందించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు బండి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నవజాత శిశువులకు క్యాప్ టవల్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇదే విధంగా మరో నాలుగు నెలలు ఇస్తానని తెలిపారు. రోటరీ ఇంటర్నేనల్ చేసే అతిపెద్ద సేవ కార్యక్రమం ప్రపంచంలో పోలియో లేకుండా చేయటమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజా సీనియర్ రొటీరియన్ దశరథరామిరెడ్డి, పివి.కృష్ణయ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్, కిరణ్ చక్రవర్తి, బి.రాంప్రసాద్, రోటేరియన్ మల్లు విజయ్ కుమార్ రెడ్డి, టి.సురేష్, సెక్రటరీ జిజి నాయుడు హెడ్‌నర్స్ గౌరీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## గడ్డి పెంపకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వేసవి ప్రారంభమైన నేపథ్యంలో పశువుల దానాకు కొరత లేకుండా గడ్డి పెంపకం కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు పశువైద్యాధికారి డాక్టర్ దయాకర్ కోరారు. గడ్డి పెంపకం కోసం పశువులు ఉన్నవారికి,లేని వారికి కూడా సొంత భూమి ఉండాలన్నారు.10 సెంట్లు నుంచి 50 సెంట్లు లోపు రైతులు గడ్డి పెంపకాన్ని ప్రారంభించుకోవచ్చు అన్నారు. ఇందుకుగాను ఉపాధి హామీ పథకంలో నిధులు మంజూరు అవుతుందన్నారు.ఈ క్రమంలో 10సెంట్ల భూమిలో గడ్డి పెంపకానికి గాను ఏడాదికి రూ.6598లు, అదే 50సెంట్లు భూమిలో రూ.32992లు మంజూరవుతుందన్నారు. ఈ నిధులు గడ్డి సాగును అనుసరించి మూడు విడతల్లో రైతులకు జమ అవుతుందన్నారు. ఇందుకుగాను భూమికి సంబంధించిన 1బి అడంగల్, ఆధార్ కార్డు, రైతు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## వర్క్ షాప్‌కు ఎంపికైన జడ్పీటీసీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సమర్ధవంతమైన పంచాయతీ పాలన నందు నాయకత్వ నిర్వహణ నైపుణ్యాల అభివృద్ధిపై దేశం మొత్తంలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో 5 రోజుల పాటు హర్యానా రాష్ట్రము నందు ఐఐయం రూహ్తో వారు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ఉమ్మడి నెల్లూరు జిల్లా సంబందించి పెళ్లకూరు జడ్పీటీసీసభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా ఎంపికయ్యారు. వారు సమావేశంలో పాల్గొని సమర్ధవంతమైన పంచాయతీ పాలనలో నాయకత్వ నిర్వహణ నైపుణ్యాల అభివృద్ధిపై తదితర అంశాలపై అవగాహన కోసం సదరు వేదికలో పాల్గొన్నారు. ఇలాంటి చక్కటి వేదికలో పాల్గొని సమర్ధవంతమైన పంచాయతీ పాలన లాంటి అంశాలపై చర్చించుటకు అవకాశం కల్పించిన వైసీపీ అధినేత మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డికి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మకు, సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యకు, వైయస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## మార్క్ శంకర్ పవనోచ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** సింగపూర్ స్కూలులో జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలైన, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ శ్రీకాళహస్తి ఉప్పువీధిలోని సంజీవరాయ ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తుపాకుల రామయ్య, షోలింగపురం ప్రసాద్, షఫీ, ఎర్రం శెట్టి శ్రీనివాసులు, శరత్‌కుమార్ పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను చెల్లిస్తే 5 శాతం డిస్కౌంట్ : కమిషనర్

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వారి జీవో నెంబర్ 267 4-4-2025 తేదీ నుండి2025-26 కు సంబంధించిన ఆస్తి పన్ను 30-4-2025 లోపు చెల్లించిన ఎడల 5 శాతం డిస్కౌంట్ ఇవ్వబడును. కావున పలమనేరు పురపాలక సంఘం పరిధిలోని ఇంటి యజమానులు అందరూ వారికి సంబంధించిన ఆస్తిపన్ను వారి దగ్గరలోని సచివాలయంలో గాని లేదా పురపాలక సంఘ కార్యాలయములోని కౌంటర్‌లో చెల్లించవలసినదిగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.



# పూతలపట్టును సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్తాం

**అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పూతలపట్టు రూపురేఖలను మారుస్తా**

**అభివృద్ధి అంటే హామీలకు పరిమితం కాకుండా కార్యరూపంలో మార్చి ప్రజలకు అందిస్తా**

**పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్**



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** అభివృద్ధి అంటే కేవలం హామీలకే పరిమితం కాకుండా, దాన్ని కార్యరూపంలో మార్చి ప్రజలకు అందించడంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఎప్పుడూ ముందుంటారు. పూతలపట్టు మండల కేంద్రాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్న ఆయన మంగళవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి పూతలపట్టులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా పూతలపట్టు మండల కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్‌లకు మండలనాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చెరువు కట్టపై రూ.80లక్షల వ్యయంతో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ప్రజల కోసం వాకింగ్ టాక్ చేసిన పనులను కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించి చెరువులో ప్రజల సౌకర్యార్థం బోట్ సౌకర్యం కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భీమానదిపై ఉన్న బ్రిడ్జ్ పరిస్థితి, వారపు సంతగేటులో సౌకర్యాల నిర్వహణపై లోతుగా సమీక్షించారు. అనంతరం చెరువు కట్ట నుండి పెనుమూరు రహదారిని కలుపుతూ లింక్ రోడ్డు ఏర్పాటుపైన పరిశీలన చేశారు. పూతలపట్టులో డ్రైనేజీ సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అధికారులతో కలిసి రంగంపేట క్రాస్‌లోని స్మృతివనం ఏర్పాటు, సిరికల్చర్ ఆఫీస్ వద్ద నున్న నాలుగు ఎకరాల స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ స్థలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరిగింది. అనంతరం పి.కొత్తకోట రెవెన్యూ గ్రామంలో ఏపీఐఎస్సి కొరకు భూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ పూతలపట్టు మండల కేంద్రంలో ఉన్న నివాసితులు తామ నివాసాల వద్ద డ్రైనేజీ గుంతలను స్వచ్ఛందంగా పూడ్చేయాలని కోరారు. ఇక పూతలపట్టు మండల కేంద్రంను గత 25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని, ఎన్నడూలేని పూతలపట్టును ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా చెరువుకట్టపై వాకింగ్ ట్రాక్‌ను చిహ్నంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధికి ప్రజలు తమ సహకారం అందించా లని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, తహసిల్దార్ రమేష్‌బాబు, మాజీమండల అధ్యక్షులు చంద్రమౌళి, టిడిపి నాయకులు గుంటూరు మురళినాయుడు, గొడుగుచింత దాము, నేతాజీ నాయుడు, భాస్కర్ రెడ్డి, హరిబాబు, ఏపీవోలు సంధ్యారాణి, ఇందు, జనసేన నాయకులు జయ ప్రకాష్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పశువుల షెడ్డు పరిశీలించిన డ్వామ పీడీ శ్రీనివాస ప్రసాద్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గోకులం, సిమెంటు రోడ్లను జిల్లా డ్వామ పిడి శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం స్థానిక ఉపాధి హామీ ఏపీవో విజయ భాస్కర్,టిడిపి నాయకులు లోకయ్య రెడ్డి, జగన్నాథ్ రెడ్డి తదితరులతో కలిసి భజనగుడి వీధిలో రెండు లక్షల ముప్పై వేల రూపాయల ఉపాధి నిధులతో నిర్మించిన పశువుల షెడ్ను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం సమీపంలో దాదాపు 5లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్‌ను కూడా పరిశీలించడం జరిగింది. అయితే గోకులం, సిమెంటు రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు మంజూరు కాలేదని గుత్తేదారు ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ బిల్లులు త్వరలోనే జమవుతాయని పిడి శ్రీనివాస ప్రసాద్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధి జేఈ హరి, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ గ్రహీతకి ఎమ్మెల్యే ఆదిమూలం సత్కారం

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ హిందీ పండిట్, డాక్టరేట్ గ్రహీత డాక్టర్ రాయల్ మల్లీశ్వరిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం ఘనంగా సత్కరించారు.డాక్టర్ మల్లేశ్వరి ఆధ్యాత్మిక (ధ్యానం), సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించినందుకు గత నెల డాక్టరేట్ పట్టా, కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకోవడంతో పాటు పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తన నియోజకవర్గంలో ఇంతటి గొప్ప అవార్డులను అందుకున్న మల్లేశ్వరిని ఎమ్మెల్యే ఆదిమూలం గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమె సేవా కార్యక్రమాల ద్వారా ఈ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, దేవుని ఆశీస్సులు ఆమెకు తోడవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు, బంగాళ జయచంద్ర నాయుడు, రమేష్, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయ రిజిస్టర్ గురించి

చిత్తూరు జిల్లా,శాంతిపురం మండలం, 25 బోయన పల్లి గ్రామంలో వెలసిఉన్న శ్రీరామ నాధేశ్వర స్వామి దేవాలయమును దేవాదాయ శాఖ నందు రిజిస్టర్ చేయుటకు ఏవైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన ప్రచురితమైన వారము దినములలో శ్రీయుత సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ చిత్తూరు, వారికి తెలుపవలసిందిగా శ్రీరామనాధేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ బోయినపల్లి వారు కోరుతున్నారు.

ఇట్లు

శ్రీ రామనాధేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ,
25 బోయనపల్లి, శాంతిపురం మండలం.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన పి4 విధానం అమలుతో పేదల జీవన ప్రమాణాల మెరుగు, మానవతా విలువలు పెంపు**

**- జిల్లా పొటెన్షియల్ ఉన్న జిల్లా పీజీఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు తదితర మార్గాల ద్వారా అందిన రెవెన్యూ, భూ సంబంధ ఇతర సమస్యల అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతగా అన్ని చర్యలు చేపడుతున్నాం**

**- జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదలకు అండగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కట్టుబడి ఉందని, పీజీఆర్ఎస్, రెవెన్యూ సదస్సులు తదితర మార్గాల ద్వారా అందిన రెవెన్యూ, భూ సంబంధ ఇతర సమస్యల అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతగా అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య పలువురు ఎంఎల్ఏ లు చంద్రగిరి పులివర్తి నాని, సూళ్లూరుపేట నెలవల విజయ శ్రీ, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి తదితరులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి పలు వాటిపై అధికారులకు ఆదేశాలు ఇచ్చి అక్కడికక్కడే పరిష్కరించి, మిగిలినవి గడువు లోపు తప్పక పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులతో జిల్లా అభివృద్ధిపై, వేసవిలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలపై, పలు అభివృద్ధి సంక్షేమ అంశాలపై సమీక్షించారు. తిరుపతి లో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు, గ్రీవెన్స్ పైన, రాబోవు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పైన కూడా చర్చించారు. ముఖ్యంగా గతంలో వచ్చినటువంటి గ్రీవెన్స్ పై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ కూడా తీసుకొని చేయలేనివి అన్ని కూడా అందరికి తెలియజేసి చేయగలిగినవి అన్ని టైం లైన్ లో పెట్టి చేస్తున్నామని, దానిపైన అధ్యయనం చేయడం జరుగుతోందని, ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, రెవెన్యు సదస్సులో వచ్చిన సమస్యలు, రీసర్వే, పి.జి.ఆర్.ఎస్, గౌ. ముఖ్యమంత్రి గారు, ఇంచార్జ్ మినిస్టర్ గారు జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని అన్నారు. మంత్రులు ఎం.ఎల్.ఏ లు, జిల్లాల్లోని అధి కారులందరూ ఎప్పటికప్పుడు రివ్యూలు పెట్టి సమస్యలను పరిష్కరిస్తున్నారని, గత పాలకులు చేసినటువంటి పొరపాట్ల వల్ల ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని దానిపైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోందని ఆదర్శవంతంగా పరిపాలించే దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్రం అభివృద్ధి చెందాలని తద్వారా భావితరాలకు మంచి పునాది వేసిన వాళ్ళం అవుతామని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం యొక్క వృద్ధి రేటు దేశంలో రెండవ స్థానంలో ఉందని, మన ప్రభుత్వం బాగా పని చేస్తోందని గమనించాలని అన్నారు. తిరుపతిలో ఎప్పటినుంచో పరిష్కారం కాని సమస్యలు చాలా ఉన్నాయని ముఖ్యంగా చెప్పాలంటే శెట్టిపల్లె సమస్య చాలా కాలంగా ఉందని పరిష్కారం కానటువంటి సమస్యగా చాలా కాలంగా పెండింగ్లో ఉన్నదని ఈ తరుణంలో కలెక్టరు, జాయింట్ కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ విజయవాడకు వచ్చి మా దృష్టికి తీసుకువచ్చారని సీసీఎల్ఏ, మునిసిపల్ రాష్ట్ర ఉన్నతాధికారులు, అందులో మునిసిపల్ మంత్రి, నన్ను కూడా పాల్గొనేలా చేసి ఒక పరిష్కారం తీసుకువచ్చేలా చేశారని, సుమారు 2200 మందికి ఒక శుభవార్త ఇవ్వనున్నామని, తద్వారా వారికి నివాసయోగ్యమైన ఇళ్లను కల్పించి ఒక మోడల్ టౌన్షిప్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఎల్లప్పుడూ పాజిటివ్ మోడ్ లో వెళతారని అందులో భాగమే శ్రీ సిటీ అని, శ్రీ సిటీలో రెండవ ఫేజ్ లో నూతనంగా 2500 ఎకరాలు భూ సేకరణ జరపాల్సినదిగా సూచించారని దీనిపై కలెక్టర్, జెసి గారు శ్రద్ధతో పనిచేస్తున్నారని తెలిపారు. అలాగే అభివృద్ధికి వస్తున్న కొత్త ప్రాజెక్టుల కు ఎటువంటి అడ్డంకులు లేకుండా ముందుకు వెళ్లేలా యంత్రాంగం పనిచేస్తున్నదని అన్నారు. గతంలో ఒబెరాయ్ హోటల్ కు వచ్చిన అడ్డంకుల వల్ల పరిశీలన చేసి తిరుమల కొండకు దగ్గరగా ఉండకూడదని, ప్రత్యామ్నాయంగా దూరంగా వేరే స్థలం కేటాయించడం జరిగినదని తెలిపారు. కొత్తగా లూలు మాల్ రాబోతున్నదని వారికి కూడా స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పలువురు నేతలు, ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలలో జర్నలిస్టు సోదరులు ఎప్పటీ నుంచో వారికి స్థలాలు కావాలని విన్నవిస్తున్నారని మార్కెట్ విలువకు వారికి కావాలని అభ్యర్థిస్తుంటారని వారందరికీ న్యాయం జరిగేలా స్ను టీని చేసి స్థలాలు కేటాయించేలా జిల్లా యంత్రాంగం పని చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ ఇతర ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు వెండి కిరీటం బహూకరణ

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు వెండి కిరీటాన్ని బహుకరించారు పెద్దపంజాణి మండలం బటం దొడ్డి చెందిన మోహన్ రెడ్డి గంగమ్మకు 250 గ్రాముల వెండి కిరీటాన్ని ఆలయం ఏకాంబరంకు అందించారు దాతలను ఆయన ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.



## పురమిత్ర యాప్ ద్వారా మున్సిపల్ సేవలు పొందండి

**– కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మునిసిపల్ సేవలు పొందవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరిగే పనిలేకుండా మున్సిపల్ సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ను రూపొందించిందని తెలిపారు. ఈ యాప్ నగర పాలక సంస్థకు సంబంధించిన వివిధ సేవల కోసం మరియు సమస్యలను పరిష్కరించేలా నగర ప్రజలకు కార్యాలయాల చుట్టూ ఇక తిరగాల్సిన పని లేకుండా "పుర మిత్ర " యాప్ లో ఒక ఫోటో ద్వారా మరియు "చాట్ బాట్ " నుంచి వాయిస్ ద్వారా పిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ సమస్యలన్నీ సంబందిత అధికారులకు వెంటనే అందుతాయని, నగర ప్రజలకు సమస్యలను వెంటనే తిర్చేలా ఈ పుర మిత్ర " యాప్ పనిచేస్తుందని తెలిపారు. కాబట్టి నగరప్రజలు మీ స్మార్ట్ ఫోన్లో "ప్లే" స్టోర్ నుంచి పుర మిత్ర " యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. మీ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన అవ్వగానే ఓటిపి వస్తుందని, దీన్ని ఎంట్రి చేయగానే యాప్ సేవలు అందుబాటులో కి వస్తాయని తెలిపారు. నగర ప్రజలందరూ ఈ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని నగరపాలక సేవలు పొందాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో కోరారు.

**నెలాఖరులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే 5శాతం తగ్గింపు :కమిషనర్**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ఈ నెలాఖరు లోపు చెల్లిస్తే 5శాతం తగ్గింపు ఇవ్వనున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం పన్ను ఈనెల 30లోగా చెల్లించే వారందరికీ 5% రిబేట్ వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నెలాఖరు లోపు చెల్లించిన వారికి 5శాతం తగ్గింపు ఇవ్వనున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు.

## చంద్రన్న హయాంలో గ్రామాల్లో పరుగు పెడుతున్న అభివృద్ధి : ఎమ్మెల్యే ఆదిమూలం

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం స్పష్టం చేశారు. మంగళవారం మండలంలో ఎమ్మెల్యే సుడిగా లి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, భూమి పూజలు, పలు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఉదయం 10 గంటలకు మండలంలోని కోటమంగాపురం గ్రామానికి చేరుకొని రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని భూ సమస్యలను రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అక్కడనుండి వగత్తూరు గ్రామానికి చేరుకొని రూ.14 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. చివరగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న పశువుల తొట్ట కు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగక ముందే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమం విస్తృతంగా జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తమ చంద్రన్న ప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే థామస్‌కు సత్కారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పంలో మంగళవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ను గంటా వారి పల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు బండి విష్ణువర్ధన రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో గంటా వారి పల్లి సర్పంచ్ శ్రీనాథరెడ్డి, నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.



## మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో మాజీ మంత్రి బొజ్జల బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా ఈనెల 15 వతేదీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌తో కలిసి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.



## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ చట్టాలను ఖచ్చితంగా అమలు పరచాలి : డీఆర్ఓ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్ నందు గల సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి చేపట్టవలసిన అంశాల పై వివిధ శాఖల అధికారులతో డిఆర్ఓ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలతో దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యకమానికి విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో ఉన్న చట్టాలను సవరించి 2016 సం.లో కొత్తగా చట్టాన్ని రూపొందించారన్నారు. ఈ చట్టాన్ని అనుసరిస్తూ వివిధ శాఖల ద్వారా విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమం కోసం అమలు చేయవలసిన కార్యక్రమాలకు కార్యాచరణ తయారు చేసి అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమ కొరకు చేపడుతున్న పథకాలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో ర్యాంప్ ల ఏర్పాటు, వీల్ చైర్ లను అందుబాటులో ఉంచాలని, బస్, రైల్వే పాస్ సౌకర్యం కల్పించాలని, సబ్సిడీ ఋణాలను మంజూరు చేయాలని, కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, సంఘ నాయకులు డి ఆర్ ఓ ను కోరారు. ఈ సమావేశం లో జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పి ఆర్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ డా. సుధారాణి, ఐసిడిఎస్ వెంకటేశ్వరి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణ, డి సి హెచ్ ఎస్ డా. పద్మాంజలి దేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్, సంబంధిత అధికారులు, డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ మెంబర్‌లు మురళి, చంద్రశేఖర్, రామచంద్ర, విక్రమ్, జయరామయ్య, శివ, లీలపతి నాయుడు, లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి దృష్టికి శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యలు

**– తాగునీటి సమస్యలు తీర్చాలి**
**– శ్మశాన వాటికలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**– రెవెన్యూ సమస్యల పరిష్కరించాలి – ఎమ్మెల్యే బొజ్జల**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ మంత్రి నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గం పలు సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రేణిగుంట గ్రామంలో వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ కాలనీలో జరిగిన భూకబ్జాలపై విచారణ జరిపించి పేదలకు పట్టాలు ఇప్పించాలని విన్నవించామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు అర్జీలు సమర్పించామన్నారు. అనంతరం ఏప్రిల్ 15వ తారీకున శ్రీకాళహస్తిలో నిర్వహించే జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు.

## సహజ వనరులను అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యం: జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలునందు జరిగిన జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రై మాసానికి సంబందించి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద 5 ప్రాధాన్యత పనులను ఏప్రిల్,మే మరియు జూన్ నెలలో కూలీలకు పని కల్పించి గ్రామంలోని సహజ వనరులను అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం. ఎస్ సి, ఎస్ టి హ్యాబిటేషన్స్ లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు అలాగే ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో స్మశాన వాటిక లేని చోట స్థలమును గుర్తించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఈ వేసవిలో పశువులకు 1684 నీటి తొట్టి లను నిర్మించి పశువుల దాహం తీర్చడం జరుగుతుంది అన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ నీటి మట్టం పెంపుకు చర్యల నిమిత్తం రైతులకు వారి పొలంలో ఇంకుడు గుంటలను తోవ్వడం జరుగుతుందని తెలిపారు. చెరువులను, కుంటలను 2000 పైగా పూడిక తీసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. 1800 పైగా చెరువులకు వచ్చే కాలువలను అలాగే పొలాలకు వెళ్లే కాలువలను పూడిక తీసి రాబోవు వ్యవసాయానికి అనుకూలంగా మార్చడం జరుగుతుందని తెలిపారు. కూలీలకు ప్రతి దినం 300 రూపాయలకు తక్కువ లేకుండా వేతనం పొందేలా వారికి సమయం, స్థలాన్ని మార్కింగ్ చేసి పని కల్పించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామములో పని కల్పించాలని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించవలసిన బాధ్యత మనదే అని అన్నారు. ముఖ్యంగా ఈ వేసవిలో సుమారుగా లక్ష మందికి పైగా ఉపాధి హామీ కింద పని కల్పించాలని ఆదేశించారు. పీల్డ్ అసిస్టెంట్ లు ఎస్ సి, ఎస్ టి గ్రామాలలో కి వెళ్లి ప్రజలకు ఈ నరేగా పనులు లపై సదస్సులు ఏర్పాటు చేసి పూర్తిగా అవగాహనా కల్పించి పని కల్పించాలని తెలిపారు. ఏ పి ఓ లు, ఏ పి డి లు, ఈ సి లు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, మండల స్థాయిలో ఎమ్ పి డి ఓ లు,ఏ పి ఓ లు, ఏ పి డి లు, ఈ సి లు తదితరులు పాల్గొన్నారు.






## అభివృద్ధి పథంలో పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్ : ఎమ్మెల్సీ శ్రీకాంత్

**కుప్పం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాములో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నములు పేర్కొన్నారు. కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు మంగళవారం పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శాంతారామ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రాజగోపాల్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమకుమార్, రామకుప్ప మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలిపారు. 2.70 తలసరి ఆదాయాన్ని సాధించి రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో నిలిచిందని, తలసరి ఉత్పత్తిలో దేశంలో 2 వ స్థానంలో రాష్ట్రం నిలిచిందన్నారు. బాబు ఎప్పుడు అధికారం చేపట్టిన తెలుగు ప్రజలు తలెత్తుకునేలా పాలన సాగిస్తారని, ఒకనాడు బాబు జన్మభూమికి ఇచ్చిన పిలుపు మేరకు పేద, ధనిక తేడా లేకుండా ప్రజలందరూ



ముందుకు వచ్చి వారి స్వగ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో భాగస్వాములు అయినట్లు తెలిపారు. అదే బాబు నేడు పి4 లో భాగంగా మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. వేద ధనిక వర్గాల అనుసంధానికి ఇప్పటికే 20 లక్షల కుటుంబాలను గుర్తించామని, వారిని దత్తత తీసుకుని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు. చేతనైతే ప్రతిపక్షాలు నిర్మాణాత్మక విమర్శలు చేయాలని, అభివృద్ధికి సహకరిస్తూ సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని హితవు పలికారు.

## మహిళలు పారిశ్రామిక వ్యాపారవేత్తలుగా ఎదగాలి

**– ఏపీఎస్ఆర్టీసి ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మహిళలు పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా ఎద గాలని, మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ప్రాంత మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సూచించారు.మంగళవారం కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో అలీప్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన 50 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా బలంతో చెందాల అన్నది సీఎం చంద్రబాబు ఆశయమని పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మ సహకారంతో కుప్పంలో అలీఫ్ సంస్థ అవిసాహిక మహిళా పరిశ్రమ కవితలను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. మహిళలు వివిధ రకాల ఉత్పత్తులను స్థానికంగానే రూపొందించి కుప్పంకి మంచి పేరు తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మరమ్మత్,రాష్ట్ర నేత డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజకుమార్, మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, జనసేన నేత నరేష్, బిజెపి నేత శివకుమార్, శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** నగరంలోని లక్ష్మీ నగర్ కాలనీ నందు గల ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు



తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నారు. అదే విధంగా మధ్యాహ్నం "కార్యకర్తే అధినేత" కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు.

## శ్రీవారిసేవలో ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారిని రైమాండ్స్ అధినేత గౌతమ్ సింఘానియా, క్రికెటర్ రవి శాస్త్రిలు దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేంకటేశ్వర స్వామివారిని నటి రంభ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రస్తుతానికి ఎలాంటి సినిమాలు చేయడం లేదని తెలిపారు.

## పీఏసీ-5 భవనంలో అదనపు ఈఓ తనిఖీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నూతనంగా నిర్మిస్తున్న యాత్రికుల వసతి సముదాయం (పీఏపీ-5) లో మంగళవారం టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతన భవనంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. కళ్యాణకట్ట, డైనింగ్ హాల్, లాకర్ల ఏర్పాటు, మరుగుదొడ్లను పరిశీలించి అధికారు



లకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు అన్నమయ్య భవన్ లో పీఏసీ-5 నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత విభాగాల అధికారులతో అదనపు ఈవో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, హరీంద్రనాథ్, వెంకటయ్య, ఈఈలు వేణు గోపాల్, సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అందరూ ఉన్న అనాధనే



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అందరూ ఉండి తనను అనాధగా వదిలేశారని చిత్తూరు రూరల్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు రెడ్డి మీడియాను ఆశ్రయించారు. మంగళవారం నగరంలోని తోటపాల్యం నందు తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంజనేయులు రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ తనకు భార్య కళా నాగమ్మ, కుమారులు జానకిరామ్, సాంబశివ, మనవడు, ఇద్దరు మనవరాళ్లు ఉన్నారని, గత 30 సంవత్సరాలుగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ ఇద్దరు కుమారులకు వివాహం చేశానని అన్నారు. తనకు తన స్వగ్రామంలో అర ఎకరం వ్యవసాయ భూమి, నగరం లో 47వ డివిజన్ కు చెందిన లెనిన్ నగర్ కాలనీలో ఒక ప్లాటు కలదని, ఈ ఆస్తికి సంబంధించిన పత్రాలు భార్య కుమారులు వద్దే ఉన్నాయని, వృద్ధాప్యం రావడంతో తనను కుటుంబం నుంచి గెంటేసారని, గత ఎనిమిది సంవత్సరాలుగా తాను ఒక్కడినే ఒంటరిగా బాడుగ ఇంట్లో ఉంటున్నానని, తనకు కంటి చూపు లోపించడంతోపాటు, వినికిడి లోపం కలదని, గతంలో యాక్సిడెంట్ జరగడంతో రెండు కాళ్లు సాక్షికంగా దెబ్బతిన్నాయని ప్రస్తుతం జీవనం కష్టతరంగా ఉందని భార్య కుమారులను పలుమార్లు ప్రాధేయపడిన ఫలితం లేకుండా పోయిందని, తనకు సంబంధిత అధికారులు న్యాయం చేయాలని మీడియాను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.

## స్థానిక ఎమ్మెల్యేపై అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు థామస్ పై కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లికి చెందిన మణికంఠ సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారని సిఐ హనుమంతప్ప తెలిపారు. దీనిపై నల్లగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత యోనా ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం ప్రతినెల సక్రమంగా ఇవ్వలేదు

**-తహశీల్దార్‌కి కాలనీవాసుల ఫిర్యాదు**



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీ బీసీ కాలనీ వద్ద మూడు నెలలుగా బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని బీసీ కాలనీవాసులు తాసిల్దారు నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీకి ప్రతి నెల సరిగా బియ్యం నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, మూడు నెలలుగా వాహనం రిపేర్‌లో ఉందని బియ్యం సరఫరా చేసే వాహనదారుడు మహేష్ తెలి పారు. కాలనీలో వృద్ధులు వికలాంగులు ఎక్కువ మంది ఉన్నారు. ప్రతి నెల ఇదే విధంగా చేస్తున్నారని, నిత్యవసర సరుకులు ప్రతి నెల అందే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందించడంతో, సమస్య పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతినెల నిత్యవసర వస్తువులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో కాలనీవాసులు వెళ్లిపోయారు.

## పచ్చదనంతోనే ప్రజల ఆరోగ్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పచ్చదనంతోనే ప్రజలు ఆరోగ్యంగా జీవనం సాగించవచ్చు నని ప్రాణ యోగ ఆశ్రమం వ్యవస్థాపకులు కైలాస గురూజీ అన్నారు, మంగళవారం ఆశ్రమ ఆవరణలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోపూజ, తులసి కోట పూజ చేపట్టారు,అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ మానవాళ్ళ మనుగుడికి తోటి మనుషులు సహకరించాలని పిలుపునిచ్చారు. మొక్కలను సంరక్షిస్తే మానవులకు ప్రాణవాయువు నందించి ఆరోగ్యంగా ఉంచుతాయని తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం పరంగా నిర్వహించండి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని తిరుపతి అంబేద్కర్ భవనం కమిటీ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారిని కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వపరంగా నే అధికారికంగా అంబేద్కర్ జయంతిని ఏప్రిల్ 14 న తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తామని తెలియజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో తిరుపతి అంబేద్కర్ భవనం కమిటీ చైర్మన్ పి పరమశివన్, కార్యదర్శి నాగేశ్వరరావు, సభ్యులు గోపి, అంబేద్కర్ స్టార్ కృష్ణ, ప్రసాద్ రావు, ఎస్వి నగర్ గిరి, ధన శేఖర్, పుష్ప రాజ్, ద్వారక, రఘు రాముడు, రమేష్, కృష్ణమూర్తి, శరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవలక్ష్మి సమైక్యలో రూ.33 లక్షలు గోల్‌మాల్

**- 25 సంఘాల పొదుపు డబ్బులు స్వాహా చేసిన రిసోర్స్ పర్సన్**
**- డీఎస్పికి ఫిర్యాదు చేసిన సంఘ సభ్యులు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థిక స్వలంబన సాధించి



లక్ష్యాధికారుల కావడమే లక్ష్యంగా ప్రభుత్వం సమైక్య సంఘాలు ఏర్పాటు చేసింది గత రెండు దశాబ్దాల నుండి మహిళలు తమ వ్యక్తిగత పొదుపు రుణ సాయం పొందడం తిరిగి చెల్లించడం జరుగుతుంది. ఈ వ్యవస్థ నిర్వహణ ఆర్థిక సాయం తదితర అంశాలపై ఆరు మాసాలకోసారి ఆడిట్ కూడా నిర్వహిస్తారు. పుంగనూరు మున్సిపాలిటీలో గతంలో పొదుపు సంఘాలకు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న రెడ్డి రాణి వైభవలక్ష్మి సమైక్యలో 25 సంఘాలు ఉండగా అందులో 250 మంది సభ్యుల నుండి పొదుపు డబ్బులను 15 సంవత్సరాల నుండి వసూలు చేస్తున్నది. ఈ క్రమంలోనే 25 సంఘాలలో 33లక్షల రూపాయలు స్వాహా చేసింది. రెడ్డి రాణి అందరికీ డబ్బులు చెల్లిస్తానని గత ఆరు నెలల నుండి చెబుతూ వస్తున్నదని అయితే ఇప్పటివరకు ఎటువంటిడబ్బులు సభ్యులకు చెల్లించలేదని సంఘ సభ్యులు డీఎస్పీ ప్రభాకర్‌కు మంగళవారం పుంగనూరు పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.

## డాక్టరేట్ గ్రహీతకు ఎమ్మెల్యే ఆదిమూలం సత్కారం

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ హిందీ పండిట్, డాక్టరేట్ గ్రహీత డాక్టర్ రాయల్ మల్లీశ్వరిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం ఘనంగా సత్కరించారు. డాక్టర్ మల్లేశ్వరి ఆధ్యాత్మిక(ధ్యానం), సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందించినందుకు గత నెల డాక్టరేట్ పట్టా, కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకోవడంతో పాటు పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తన నియోజకవర్గంలో ఇంతటి గొప్ప అవార్డులను అందుకున్న మల్లేశ్వరిని ఎమ్మెల్యే ఆదిమూలం గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమె సేవా కార్యక్రమాల ద్వారా ఈ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, దేవుని ఆశీస్సులు ఆమెకు తోడవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు, బంగాళ జయచంద్ర నాయుడు, రమేష్, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి రాజ్యసభలో ఇచ్చిన హామీకి జీవో విడుదల చేయాలి

**నగరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్కీం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చిన సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యలో నగరి బుగ్గ అగ్రహారం ఆశడే సందర్భంగా వైద్యాధికారికు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలకు రాజ్యసభలో ఆరోగ్యశాఖ మంత్రి ఆశలు ఎక్కువ వేతనాలు పెంచుతామని, పరిది ఉద్యోగ గుర్తింపు కలిగిస్తామని ప్రకటించడం జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశా కార్మికులకు వేతనాలు పెంచుతామని అదేవిధంగా గ్రాజువిటీ కింద 1,50,000 రూపాయలు ఇస్తామని మేటర్నిటీ సెలవు దినాలను 180 రోజులు ఇస్తామని అలాగే 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు సర్వీసును పొడిగిస్తూ ప్రకటించడం జరిగింది. కానీ వాటి సంబంధించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలపైన రాష్ట్రవ్యాప్తంగా మరోమారు ఉధృతమైన ఉద్యమాన్ని చేపట్టాల్సింది వస్తుందని తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీస్‌కి వినతిపత్రం ఇచ్చారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మీ సమస్యలను పైఅధికారులు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై పిహెచ్సి నాయకులు హంస రూప రాజేశ్వరి విజయలక్ష్మి గీతలక్ష్మి పుష్ప జయసుధ మాణిక్యమ్మ, ఆశలు పాల్గొన్నారు.





## మధ్య తరగతి వ్యాపారులకు అండగా ముద్ర లోన్ పథకం : బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ముద్ర లోన్ పథకంతో దేశంలో అనేక మంది లబ్ధి పొందారని బీజేపీ నేత డా. చంద్రప్ప పేర్కొన్నారు. ముద్ర లోన్ ను ప్రారంభించి 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా డా. చంద్రప్ప మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఎదిగేందుకు సరియైన ప్రణాళిక ఉన్నప్పటికీ ఆర్థికంగా బలహీనంగా ఉండడంతో పేదవారు వారి లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారని, అటువంటి వారిని దృష్టిలో పెట్టుకోని నరేంద్రమోదీ ప్రభుత్వం ముద్ర లోన్ పథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి 2024 మార్చి నాటికే దాదాపు 37.76 కోట్ల లోన్లను మంజూరు చేయబడ్డాయనే విషయాన్ని డా. చంద్రప్ప గుర్తు చేశారు. అధికారిక లెక్కలు ప్రకారం ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ. 20.43 లక్షల కోట్ల రుణాలను పొందారని ఆయన తెలిపారు. ముద్రా యోజన స్కీం విజయ వంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన వివరించారు. గతంలో ఈ పథకం ద్వారా 10 లక్షలు వరకే రుణం పొందేవారని, కానీ 2024 బడ్జెట్‌లో ఈ పథకం కింద రుణ పరిమితిని 20 లక్షల వరకు పెంచారని ఆయన అన్నారు. మధ్య తరగతి వ్యాపారులకు ఈ ముద్ర లోన్ పథకం భరోసాగా నిలుస్తుందనిమధ్య తరగతి వ్యాపారులకు ఈ ముద్ర లోన్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీలే 50 శాతానికి పైగా ఈ ముద్ర లోన్ తో ప్రయోజనం పొందారని, ఇందులో 70 శాతానికి పైగా మహిళలు లబ్ధి పొందారని డా. చంద్రప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా , జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్ , పోలింగ్ బూత్ అధ్యక్షులు అరుణ, ప్రియాంక, మమతా. గీతా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపంజాణిలో జాబ్ మేళా రిజిస్ట్రేషన్ క్యాంపు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం చిత్తూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, చిత్తూరు తిరుపతి జిల్లాల గ్రామీణ అభివృద్ధి సంస్థ సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ వారు సంయుక్తంగా పెద్దపంజాణి మండలంలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 10వ తేదీ గురువారం ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పెద్దపంజాణి వెలుగు కార్యాల యంలో జాబ్ మేళా రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, వెలుగు ఏపిఎం మీరాబాయి, జాబ్స్ కోఆర్డినేటర్ వినోద్ తెలిపారు. 18 నుండి 30 సంవత్సరాల లోపు వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి విద్యార్హతలు ఇతరత్రా ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలతో హాజరై వారి వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఎంపికైన నిరుద్యోగ యువతీ యువకులకు తదుపరి ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారన్నారు.నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు జాబ్స్ కో ఆర్డినేటర్, వినోద్, సెల్ నెంబరు. 7672096930 ను సంప్రదించ వచ్చున్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపంజాణిలో పంచాయతీ కార్యదర్శి లత, సర్పంచ్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపీడీవో బాలాజి, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి మంగళవారం పరిశీలించారు. అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డుకు ఇరువైపులా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలో అక్కడ గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో జెసిబి, ట్రాక్టర్లను వినియోగించి ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి తెలిపారు.

## గ్యాస్ ధర పెంపుతో ప్రతి కుటుంబంపై రూ.500 భారం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పెరిగిన నిత్యావసర ధరలకు తోడు గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా ప్రతి కుటుంబంపై మోడీ ప్రభుత్వం నెలకు 500 అదనపు బారాన్ని మోపనుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీపీఎం నేతలు మంగళవారం నిరసన తెలిపారు. ఇప్పటికే విద్యుత్, నిత్యావసర ధరలు పెరిగి అల్లాడుతున్న దేశ ప్రజానీకంపై గ్యాస్ సిలిండర్ పై రూ. 50, పెట్రోలు, డీజిల్ పై రూ. 5 పెంచి మోడీ గుది బండగా మారాడంటూ విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఇదంతానంటూ మండిపడ్డారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో మోడీ వెనక్కి తగ్గకుంటే దేశ వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. నాయకులు గంధం మణి, రెడ్డిపల్లి సురేష్, రమణయ్య, వెంకటేష్, గురునాధం, రాధమ్మ, మనోహర్, కుమార్, రాజా, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## చిన్నారులను పరామర్శించిన తెదేపా నేతలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కానూరు దళిత వాడాలోని అంగన్వాడీ కేంద్రం నందు ఫుడ్ పాయిజన్ కు గురైన ఐదుగురు విద్యార్థులు నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.అనంతరం వాళ్ళు తల్లి తండ్రులకు దైర్యం చెప్పారు.ఇలాంటి ఘటన మండలంలో ఎక్కడ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ సిబ్బందిని కోరారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచురు నరేంద్ర యాదవ్, మెరుం చంద్ర, రాపూరు పరుసురాం తదితరులు ఉన్నారు.



## ఖాజీలను వెంటనే తొలగించాలి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** గత వైయస్సార్ ప్రభుత్వంలో తిరుపతి అర్బన్ రూరల్ ప్రాంతాలలో నియమించబడిన ఖాజీలను వెంటనే తొలగించాలని తిరుపతి జిల్లా ఇన్చార్జి మినిస్టర్ అనగానీ సత్యప్రసాద్ కి తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి కాజా మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాజా మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో నియమింపబడ్డ కాజీలు ఇంకా కొనసాగుతున్నారని, వారు నీ తొలగించి టీడీపీకి కష్టపడిన వారిని గుర్తించి ఖాజీలుగా నియమించాలని అతను కోరారు.

## మైనర్ బాలికను గర్భవతిని చేసిన వ్యక్తిపై ఫోక్స్ కేసు నమోదు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై నమ్మించి గర్భవతిని చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ ఫోక్సో కేసును నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం అమినిగుంట పంచాయతీ నూనెముద్దలపల్లి గ్రామంలో సుమారు 15 సంవత్సరాల మైనర్ బాలికను ప్రేమించానని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి సుమారు 6 నెలల గర్భవతిని చేసిన అదే గ్రామానికి చెందిన నాగేంద్ర పై ఫోక్సో ఎస్సీ ఎస్టీ చట్టాల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. ఆ మైనర్ బాలిక తల్లిదండ్రులను కులం పేరుతో దూషించి గ్రామం వదిలి వెళ్లిపోవాలని బెదిరించిన నాగేంద్ర తల్లిదండ్రులైన లక్ష్మన్న విజయలక్ష్మి అను వారిని కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద ఈ కేసులో ముద్దాయిలను చేయడం జరిగిందన్నారు.

## భార్య పై యాసిడ్ పోసిన భర్త అరెస్ట్

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** భార్య కాపురానికి రాలేదనే కోపంతో భార్యపై యాసిడ్ పోసిన భర్తను అరెస్టు చేసినట్లు రెండవ పట్టణ సీఐ నెట్టి కంటయ్య తెలిపారు. మంగళవారం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నెట్టికంటయ్య మాట్లాడుతూ రాంనగర్ కాలనీకి చెందిన భార్యాభర్తలు దావూద్, రేష్మా రెండు నెలల క్రితం మనస్పర్థలు రావడంతో విడిపోయారు. రేష్మ రాంనగర్ కాలనీ లోని ఇంట్లో ఉంటుండగా సోమవారం రాత్రి ఆమె ఇంటికి వెళ్లి కాపురానికి రమ్మని దావూద్ కోరాడని, ఆమె నిరాక రించి తలుపు మూసుకుంది. తలుపు తీయమని గట్టిగా అరవడంతో ఆమె భయంతో తలుపు తీయగా, తన వెంట తెచ్చుకున్న బ్యాటరీల్లో వినియోగించే యాసిడ్ను ఆమె ముఖంపై పోశాడని, ఆమె గట్టిగా అరవడంతో దావూద్ పారిపోయాడని రేష్మ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దావూద్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.





## కారణిలో సచివాలయం ఏర్పాటుపై విచారణ

### గ్రామస్తులను విచారించిన ఎంపీడీవో త్రివిక్రమ్ రావు

**బుచ్చినాయుడుకండ్రిగ మేజర్‌న్యూస్:** మండలంలోని కారణి గ్రామపంచాయతీలో సచివాలయం ఏర్పాటుపై మంగళవారం ఎంపీడీఓ త్రివిక్రమ రావు గ్రామస్తులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచనపుత్తూరు, కారణి, నెరిణికండ్రిగ గ్రామపంచాయతీలను కలిపి కంచనపుత్తూరు గ్రామంలో గ్రామ సచివాలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ప్రభుత్వ లెక్కల్లో కారణి గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయం ఉన్నట్లు ఉందన్నారు. ఇప్పుడు సర్పంచ్ పద్మమ్మ, కందేరి కార్తీక్ నాయుడు కంచనపుత్తూరు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని కారణి గ్రామంలో ఏర్పాటు చేయాలని సీఎంఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసారని తెలిపారు. దీనితో సీఎంఓ కార్యాలయం అధికారులు కారణి గ్రామంలో సచివాలయం ఏర్పాటుపై విచారణ చేసి వివరాలను అందించాలని ఆదేశించారన్నారు. దీనితో గ్రామంలోని గ్రామస్తులను విచారించటం జరిగిందని, వివరాలను సీఎంఓ కార్యాలయానికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాలు సంక్షేమ సంఘం ఏర్పాటు



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాలు సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు గా కె.కృష్ణ ఏఅంబేద్కర్ స్టార్ కృష్ణ.జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఈ.గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ ఎం. ప్రసాద్ రావు, ట్రెజరర్‌గా జి. రాజేష్ లతోపాటు మరి కొంతమంది నాయకులను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. తిరుపతి అంబేద్కర్ భవన్ చైర్మన్ సంఘం రాష్ట్ర సలహాదారు డాక్టర్ పి. పరమశివన్ ద్వారా ప్రకటించారు. తదనంతరం కలెక్టర్ ఆఫీస్ లో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ కుమార్ రెడ్డిని కలసి కమిటీ పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏప్రిల్ పద్నాలుగున జరిగే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిగేటట్లు ఏర్పాట్లు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.స్పందించిన డిప్యూటీ డైరెక్టర్ శ్రీ అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తరువాత జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లుని కలసి బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలును నిర్వహించేందుకు అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి విషయాన్ని రెవెన్యూ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొనివెళ్లారు. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ తిరుపతి అంబేద్కర్ భవన్ లో ప్రతి దళితుడు హక్కుదారుడే నని, అందరూ భాగస్వామ్యులై మనజాతికి ఎంతో కొంత మంచి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం డి.డి.సోషల్ వెల్ఫేర్ విక్రమ్‌కి శాలువాతో ఘనంగా సత్కరించి బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ జి.రాజేష్, వైస్ ప్రెసిడెంట్ దార్ల రఘురాములు, జాయింట్ సెక్రెటరీలు కృష్ణమూర్తి, ద్వారక,లీగల్ అడ్వైజర్ బి.రమేష్, నాయకులు పుష్పరాజ్, ధనశేఖర్,గిరి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాజ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వాటంబేడు కుప్పంలో ఉన్న పంచ పాండవ ద్రౌపతి సమేత ధర్మరాజ స్వామి, దేవ స్థాన బ్రహ్మోత్సవ పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ నాయకుల గ్రామస్తుల సమక్షంలో ఆవిష్కరించారు ఏప్రిల్ నెల 25వ తేదీ నుండి మే నెల 5వ తేదీ వరకు జరగబోవు ఈ బ్రహ్మోత్సవాలలో సూళ్లూరుపేట నియోజకవర్గం లోని ఆశేష భక్త జనులు పాల్గొని స్వామివారి కృప కటాక్షం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మన శ్రీధర్ బొమ్మల పలని బొమ్మను ఏకాంబరం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ, పోషకాహారంపై అవగాహన



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఆధ్వర్యంలో సిడిపిఓ శ్యామ సుగుణ కుమారి పర్యవేక్షణలో తుమ్మలవారిపల్లి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నందు లబ్ధిదారులు అంగన్వాడీ టీచర్లకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు పౌష్టికాహారుని తీసుకోవాలని తద్వారా పిల్లలు తల్లులకు ఇచ్చిన గ్రోత్తో కార్డుల ద్వారా బరువు సూచించే విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువచ్చి పిల్లల బరువు, ఎత్తు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు పెరిగేలాగా చూడాలన్నారు. ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషక పక్వాడ కార్యక్రమాన్ని మండల స్థాయి నిర్వహించడం జరుగుతుందన్నారు సిపిడిఓ శ్యామ సుగుణ కుమారి అంగన్వాడి సూపర్వైజర్ తోయజాక్షి గుడిపాల అంగన్వాడి ఉపాధ్యాయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని బలోపేతం చేసేందుకే ముఖాముఖి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని బలోపేతం చేసేందుకే మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఉద్దేశమని తెదేపా మహిళా నాయకురాలు, ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. చంద్రగిరి రెడ్డి వీధిలో మంగళవారం పులివర్తి సుధారెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను సుధా రెడ్డి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. పంచాయతీలలో గల తీరని సమస్యలను నా దృష్టికి తీసుకు రండి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## తడలో సామాజిక తనిఖీ ప్రజావేదిక



**తడ, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డ్వామ పిడి సివి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని పంచాయతీలలో జరిగిన పని దినాలపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం నందు ప్రతి పంచాయతీ రికార్డులను పరిశీలించి తప్పులను సరిదిద్దుకోవాలని ప్రతి ఒక్కరికి 100 రోజులు పని దినాలు కనిపించాలని మండల అభివృద్ధి అధికారికి, ఏపీవోకి, ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రఘురెడ్డి, ఎంపీడీవో ఎన్. విజయకుమార్ పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, గ్రామ ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో బాలాజీ పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, సచివాలయాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఆధార్ సెంటర్లలో నాణ్యమైన సేవలు అందించాలని, ధ్రువీకరణ పత్రాల జారీలో ఎలాంటి కాలయాపన ఉండరాదని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

## పేకాట రాయలు అరెస్టు.. రూ.8.830ల నగదు స్వాధీనం



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బెంగుళూరు తిరుపతి జాతీయ రహదారి లోని వరిగిపల్లి గ్రామం శివారులో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు యాదమరి ఎస్సై ఈశ్వర్ యాదవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం వరిగపల్లె గ్రామం శివారులలో పేకాట ఆడుతున్నట్టు సమాచారావడంతో చిత్తూరు స్పెషల్ బ్రాంచ్ తో కలిసి పేకాట సావరం పై దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ. 8, 830లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. మరో నలుగురు పారిపోయినట్లు వివరించారు. మొత్తం 12 మంది పై కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
॥ 9 ఏప్రిల్ 2025 ॥
CHITTOOR చిత్తూరు

# శ్రీకృష్ణార్జునుల్లాగా మేమిద్దరు కలిసి ఉంటాం.. కలిసి అభివృద్ధి చేస్తాం

**ఎంపీ దగ్గుమల్ల, ఎమ్మెల్యే డాక్టర్ థామస్**
**ఎస్సీ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం**
**జీడీ నెల్లూరు నియోజకవర్గంలో రెండు ఎకరాలతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం**




**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ అర్జునుడు లాగా మేమిద్దరూ కలిసి మెలిసి ఉంటున్నాం. కలిసిమెలిసి అభివృద్ధి చేస్తాం మా మధ్య విభేదాలు లేవు అని చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు మంగళ వారం ఎస్ఆర్ పురం మండలం మంగుంట గ్రామంలో రూ.28 లక్షలతో ఎంపీ నిధులతో అంగన్వాడీ కాంపౌండ్ వాల్ సిసి రోడ్లు గోకులం షెడ్లను ఎంపీ ఎమ్మెల్యే ఇద్దరు కలిసి ప్రారంభించారు అలాగే అంగన్వాడి పిల్లలతో కొంతసేపు ముచ్చటించారు. అనంతరం ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజక వర్గంలో సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తాం అని తెలిపారు అలాగే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ సెటిల్ అయ్యాం మేము దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదు పేదల అభివృద్ధి కోసమే వచ్చాం మన నియోజక వర్గనికి రెండుసార్లు నారా చంద్రబాబు నాయుడుని తీసుకువచ్చిన ఘనత మా ఇద్దరిదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో మన గంగాధర్ నెల్లూరు నియోజక వర్గంలో 2000వేల ఎకరాల తో పరిశ్రమ ఏర్పాటు కు కృషి చేస్తున్నాం ఈ పరిశ్రమ ఏర్పాటు అయితే నియోజక వర్గంలో చదువుకున్న యువతీ యువకుల కు ఉద్యోగాలు కల్పి స్తామని తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంధమనేని జయ శంకర్ నాయుడు జిల్లా సీనియర్ నాయకుడు గంధమనేని రాజ శేఖర్ నాయుడు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు,నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్ మండల యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జీవన్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, పంచాయతీరాజ్ డి ఈ ఆనంద్ రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళి పంచాయతీరాజ్ ఏఈ సునీల్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ కుమార్ ఏపీఓ లలిత, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ గుణశేఖర్ ఆచారి, పైనేని మురళి పైనేని ధనంజయ నాయుడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు జీవన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలపై అర్జీలు స్వీకరించిన మంత్రి అనగాని




(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరంలో తిరుపతి జిల్లాలో నరేగా కింద పనులు చేపట్టి 165 కోట్ల రూపాయలు వెచ్చించి పురోగతి సాధించడం అభినందనీయ మని రానున్న వేసవికి జిల్లాలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి లేని ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు. విజన్ 20 20 చంద్రబాబు విజన్ ద్వారా ముందు చూపుతో హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ నందు ఐటి నిపుణులు తయారవ్వడానికి గొప్ప కారణం. విజన్ 2047 సాధనకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామని అమరావతి ప్రపంచ ప్రమాణాలతో నిర్మాణానికి అన్ని చర్యలు చేపడుతున్నాం. అమరావతితో పాటు విశాఖపట్నం రాయలసీమ తిరుపతి తదితర ప్రాంతాల అభివృద్ధికి విజన్ యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. 2047 భావితరా లకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ప్రణాళికలు తయారీతో అమలు చేస్తున్నాం ముఖ్యమంత్రి పిలుపు నిచ్చిన పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించి మానవత్వాన్ని పెంపొందించే కార్యక్రమం తిరుపతి జిల్లాలో పర్ క్యాపిట ఆదాయం రూ.3,50,000తో రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని తెలుపుటకు సంతోషిస్తున్నాను. ఎమ్మెల్యేలు ఎంపీలు తదితర ప్రజా ప్రతినిధులు వారి ప్రాంతాల్లో గ్రామాల్లో పీ4 ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని నేడు జిల్లాలో ప్రజల నుంచి రెవెన్యూ భూ సంబంధ, ఇతర సమస్యలపై అర్జీలు తీసుకుని వాటిలో పలు వాటిని పరిష్కరించాం. మరికొన్ని టైం లైన్ లోపు పరిష్కరిస్తాం. పలు శాఖల అంశాలపై సమీక్షించారు. ఈ కార్ర్యకమంలో మంత్రి అనగానితో పాటు పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య,ఎంఎల్ఏలు బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, పులివర్తి నాని, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# చంద్రగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి మరో ముందడుగు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గోవింద ధామంకు ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే పులివర్తి నాని నిరూపించారు. గోవింద ధామంకు స్థలదానం చేసిన రామ చంద్రా రెడ్డిని నాని సన్మానించి విరాళాలు అందించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియ జేసారు. గోవింద దామం నిర్మాణానికి ఎమ్మెల్యే నాని పట్టుదలతోనే సాధ్య పడింది కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్ ను స్థానికులు దుశ్శాలువాతో సన్మానించారు. మిగతా అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో రూపకల్పన చేపడ తామని ఎమ్మెల్యే తెలిపారు. గోవిందధామం త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని గోవిందధామం ఏర్పాటుకు సహకరిం చిన రెవెన్యూ ఇతర శాఖలకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రగిరి ప్రజల చిరకాల కళ తీర్చిన ఎమ్మెల్యే నానికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోవిందధామం పూర్తి కావడానికి సుమారు రూ.5కోట్లు ఖర్చవుతుందని దీనికి దాతల సహకారం అందించాలన్నారు. చంద్రగిరి మహాప్రస్థానం సేవా సమితి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా నెంబర్ : 573420110000307గా వుందని దాతలుపై కనపరిచిన అకౌంట్ నెంబర్ ద్వారా గోవింద ధామం అభి వృద్ధికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు. భూమి పూజ ఒక్క రోజే రూ.25లక్షలు విరాళంగా వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలి పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివరామ సుబ్బయ్య, సిఐ సుబ్బరామ రెడ్డి, చంద్రగిరి సర్పంచ్ రూప రామూర్తి, ఈఓ వెంకట రత్నం నాయుడు, మండల పార్టీ అధ్య క్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, కుమార్ రాజారెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, రామమూర్తి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డిష్ గోపినాథ్, కాపు వీధి సునీల్, వినోద్‌కుమార్ రెడ్డి, తులసి రెడ్డి, ఉగ్రాణం గురునాథ్ రెడ్డి, మునిరత్నంరాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగారమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు మహిళలు అధిక సంఖ్యలో నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఎం భవిష్యత్ ఉద్యమాలు




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమాలను ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మంగళవారం సిపిఎం ప్రాంతీయ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మే ఒకటిన మే డే, సుందరయ్య జయంతి, 19న సుందరయ్య వర్ధంతి నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మే 8, 9, 10న తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం వేదికగా సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించి సుందరయ్య స్ఫూర్తితో క్షేత్రస్థాయి పోరాటాలకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. ఆరు నెలలు-ఆరు కమిటీల నినాదంతో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. మోడీ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టబోయే భవిష్యత్తు పోరాటాలకు ప్రజలు అన్ని విధాలా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గంధం మణి, రెడ్డిపల్లి సురేష్, రాధమ్మ, రమణయ్య, వెంకటేష్, గురునాథం, మనోహర్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహం మరమ్మతులు చేపట్టాలని కమీషనర్‌కు వినతి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట బస్టాండ్ సమీపంలో గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మరమ్మతులు చేపట్టి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాను కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఫజులుల్లాను తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య అధ్యక్షులు గూడూర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి నాగరాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లులు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఫజులుల్లాతో కలిసి పరిశీలించారు.



# ఆంధ్రప్రదేశ్ ఎంటిఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మహేష్ కళ్యాణ్ సదన్ లో గత మూడు రోజులుగా జరిగిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం- పోస్టుమేన్. ఎం.టి.ఎస్ రాష్ట్ర మహా సభలు బుధవారంతో విజయవంతంగా ముగిసినాయి. ఈ మహా సభలలో తపాలా శాఖను కార్పొరేటీకరణ దిశగా తీసుకుపోవడానికి జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడానికి రాష్ట్రంలో ఉన్న తపాలా ఉద్యోగులు అందరూ సిద్ధంగా ఉండాలని, మే నెలలో జరగనున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ మహాసభలకు హాజరైన జాతీయ కార్యదర్శి కామ్రేడ్ ఆర్.పి.సారంగ్ పిలుపునిచ్చారు. పోస్టుమేన్ లను తపాలా శాఖ నుండి దూరంగా ఉంచేందుకు ఐ డి సి ల ఏర్పాటు పేరుతో జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



ఈ మహాసభలలో పోస్టల్ ఉద్యోగులు ముఖ్యంగా పోస్టుమేన్. ఎం.టి.ఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం చివరిగా రాబోయే రెండేళ్ల కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్. ఎం.టి.ఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా కామ్రేడ్ సిహెచ్. విద్యాసాగర్, కామ్రేడ్ కె.మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో పాటుగా రాబోయే రెండేళ్ల కాలానికి 15 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మూడు రోజులు పాటు జరిగిన మహాసభలలో రాష్ట్ర నలుమూలలు నుండి 300 మంది ఉద్యోగులు డెలిగేట్ లుగా, పరిశీలకులుగా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ మహాసభలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన పాత్రికేయులకు, మీడియా మిత్రులకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తరపున ధన్యవాదములు తెలియజేసుకుంటూ...తపాలా శాఖను కేంద్ర ప్రభుత్వ సంస్థగా కాపాడుకునేందుకు మేము చేయనున్న అన్ని పోరాటాలకు ఇదే మాదిరిగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వరుస ప్రమాదాలు...

**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అండారెడ్డిపల్లి గ్రామ సమీపంలో, రైతు పరదేశి కుమారుడు పి శేషగిరి మట్టిని పూడ్చే క్రమంలో, ఓ ట్రాక్టర్ యజమాని వృధాగా తన ఇంటి వద్ద ఉన్న మట్టిని తీసుకువెళ్లి ట్రిప్పింగ్ లేపే సమయంలో నిలబడితే ఆరు అడుగుల ఎత్తులో చేతులకు అందే విధంగా ఉన్న కరెంటు తీగలను గుర్తించకపోవడంతో కరెంటు తీగలు ఆ ట్రాక్టర్ పై పడి ట్రాక్టర్ కు ముందు వైపు ఉన్న ట్రాక్టర్ టైర్లు పూర్తిగా కాలిపోవడంతో బంగారుపాళ్యం మండల విద్యుత్ ఏఈ ని లైన్మెన్ ను సంప్రదించగా.. తమకు ఎటువంటి సమాచారం లేదు అని చెప్పడం ఎంతవరకు సమంజసం ట్రాక్టర్ కాలిపోతే నాకేంటి సంబంధం అని విద్యుత్ శాఖ ఏఈ ఆ పంచాయతీకి సంబంధించిన లైన్మెన్ ట్రాక్టర్ యజమానితో చెప్పడం పట్ల తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనైనా ట్రాక్టర్ యజమాని తమకు తెలియని ప్రదేశానికి వెళ్లి కరెంటు తీగల వలన నష్టం సంభవిస్తే విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం ఇదేనా అంటూ.. తమకు న్యాయం చేయాలని మండలంలోని పత్రిక విలేకరులను సంప్రదించిన రైతు విద్యుత్ అధికారులు పరిశీలించి తమకు జరిగిన నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన పత్రిక ముఖంగా కోరారు. స్థానికంగా ఉన్న కుటుంబాల వారు అక్కడికి వెళితే పరిస్థితి ఏమి జరుగుతుందని కరెంటు తీగల వలన ప్రమాదం సంభవించే పరిస్థితి ఉందని, ఇకపైనైనా విద్యుత్ అధికారులు స్పందించాలని తెలిపారు...






# డాబాలలో మద్యం తాగుడును నియంత్రించాలి

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణ పరిధిలో ఉన్న డాబా హెూటలలో మందుబాబులు సేవింపు చేస్తున్నారు. సంబంధిత పోలీసు శాఖ వారు డాబాలపై మెరుపు దాడులు చేస్తే మద్యం సేవించే వారిని కొద్ది మేరకు నివారించవచ్చును. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపే వారికి జరిమానా కూడా విధించాలి. డాబాలు నిర్వహించే యజమానులకు ముందుగా తెలియజేయాలి. ఇక మీదట డాబాలలో మద్యం సేవిస్తే మీ పైన తప్పకుండా చర్యలు చేపడతామని తెలపాలి. బహిరంగ ప్రదేశాల్లో కూడా మద్యం సేవించకుండా నియంత్రిస్తే బాగుంటుందన్నారు. ఏది ఏమైనప్పటికీ డాబా హెూటల్ లపై దాడులు నిర్వహించాలని ప్రజలు పోలీసు వారిని కోరుతున్నారు. అదేవిధంగా డాబా హెూటల్లో ధరల పట్టిక లేకపోవడం వలన వారు ఎంత బిల్లు వేస్తే అంతా చెల్లించాల్స వస్తుంది. నాణ్యతలేని చికెన్ ఉడకబెట్టి ప్రజలకు అందిస్తున్నారు. సంబంధిత ఫుడ్ శాఖావారు డాబా హెూటల్లో పై తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు. ఏదిఏమైనాప్పటికీ ఎక్సైజ్ శాఖ వారు కూడా అప్పుడప్పుడు డాబా హెూటళ్ల పై దాడులు చేస్తే బాగుంటుంది. ఈ మూడు శాఖల వారు సంయుక్తంగా హెూటళ్లను తనిఖీలు చేపట్టాలన్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు అందిస్తున్నారు. ఇందులో కల్తీ ఆయిల్ కూడా కాచిన



నూనెనే మరచటి రోజు కూడా ఆ నూనెనే వాడుతుంటారు. ఈ కల్తీ నూనెల వల్ల ప్రజల ఆరోగ్యం చినిస్తూ ఉంటుంది. దాబా యజమానులు మద్యం సేవించిన వారి వద్ద డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారు. మద్యం తాగి ద్విచక్ర వాహనదారులు రోడ్డుపైన వెళ్లేటప్పుడు ప్రమాదాలకు గురి అవుతుంటారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారి కుటుంబంలో ఎంత ఇబ్బందులు పడతారో వారికే తెలుసు కానీ మరలా మరలా డాబాల కెళ్ళి మద్యం సేవిస్తూ ఉంటారు. దీనిని నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మార్క్ శంకర్‌కు పరిపూర్ణమైన ఆరోగ్యం కలగాలని, దేదీప్యమానంగా వెలగాలని, దీర్ఘాయువుతో జీవించాలని. విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించి, పవన్ కళ్యాణ్‌కు, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, స్టేట్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాసులు, నియోజకవర్గం సంయుక్త కార్యదర్శి అన్నామలై, పార్టీ నాయకులు పాల్గొన్నారు.